# CENTRE FOR SCIENCE AND ENVIRONMENT

**MAIN OFFICE:** 41, Tughlakabad Institutional Area, New Delhi-110 062 INDIA
**Tel:** +91 (011) 4061 6000, 2995 5124, 2995 6110 **Fax:** +91 (011) 2995 5879 **Email:** cse@cseindia.org **Website:** www .cseindia.org
**BRANCH OFFICE:** Core 6A, Fourth Floor , India Habitat Centre, Lodhi Road, New Delhi-110 003
**Tel:** +91 (011) 2 464 5334, 2464 5335


LEA VES OF IMPOR TANT SUR VIV AL TREES IN INDIA — MAHUA, KHEJDI, ALDER, PALMYRA AND OAK

## సీఎస్ఈ ప్రెస్ రిలీజ్

**కాపిట్యాన్ అమెరికా మరియు దాని వాతావరణ సంబంధిత వాగ్దానాలు: అనవసర రాద్ధాంతం.**

న్యూఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్వైరన్‌మెంట్ (సీఎస్ఈ) యూఎస్‌కి చెందిన వాతావరణ కార్యాచరణ ప్రణాళిక గురించి విస్తృతమైన అధ్యయనాన్ని విడుదల చేసింది. వాతావరణ మార్పుతో పోరాడటానికి ప్రపంచపు అత్యంత శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ చాలా తక్కువగా కృషి చేస్తోంది.

- సీఎస్ఈ యూఎస్ ఐఎన్‌డీసీని 'లక్ష్యరహితమైనది మరియు అన్యాయమైనదిగా' పేర్కొంది.
- దక్షిణాదికి చెందిన మేధావులు చేసిన ఒక ప్రత్యేకమైన తొలి అధ్యయనం సీఎస్ఈ యూఎస్ వాతావరణం పాలసీని విశ్లేషణ చేసింది మరియు ఇది యథాతథం మాత్రమేనని గుర్తించింది.
- యూఎస్‌లో శక్తి వ్యవస్థ 2030లో శిలాజ ఇంధనాల నుంచి వచ్చే మొత్తం ప్రాథమిక శక్తి 76 శాతంతో శిలాజ ఇంధనాన్ని భారీగా ఉంచుతుందని అధ్యయనం గుర్తించింది. 2030 నాటికి పునరుత్తేజ శక్తి కేటాయింపు 15 శాతంగా మాత్రమే ఉంటుంది.
- తన సంచార విధానాన్ని మార్చటానికి యూఎస్ దేశవ్యాప్తంగా ఎటువంటి ప్రముఖ విధానాన్ని అమలుచేయలేదు. 86 శాతం మంది ప్రజలు డ్రైవ్ చేస్తున్నారు మరియు ప్రజా రవాణాని ఉపయోగించే వారి సంఖ్య తగ్గుతోంది కానీ పెరగలేదు.
- యూఎస్‌లో భవంతుల శక్తి సామర్థ్యపు నియమాలు స్వచ్ఛందంగా మరియు బలహీనంగా ఉన్నాయి. పైగా అమెరికా ప్రజలు పెద్ద ఇళ్లని నిర్మిస్తున్నారు మరియు ఎన్నో ఉపకరణాల్ని కొనుగోలు చేస్తుండటంతో సామర్థ్యాలు మెరుగుపడటం శూన్యమవుతోంది.
- శక్తి మరియు ఉద్గారాలు తక్కువగా ఉన్న రంగం కేవలం పరిశ్రమ రంగం మాత్రమే. యూఎస్ ఉద్గారాల్ని అవుట్‌సోర్స్ చేయటం వల్ల మాత్రమే ఇది సాధ్యపడింది. యూఎస్‌లో ఉపయోగించిన వస్తువుల 60 శాతం విలువ దిగుమతులకు చెందినది.
- మొత్తంగా, జీహెచ్‌జీ ఉద్గారాల్లో విధానాల ప్రేరణ వల్ల తగ్గుదల ధోరణి కనిపించిందనే నిరూపణ లేదు. ఇది ఉద్గారాల పోకడలో స్పష్టంగా కనిపిస్తోంది, 2007-08లో ( మాంద్యం వల్ల) తగ్గిపోయిన ఇవి మళ్లీ పెరుగుదల కనిపించింది.
- వాతావరణ మార్పుని నిర్వహించటమనే భారం భారతదేశం వంటి దేశాలదేనని యథాతథం అనే యూఎస్ విధానానికి అర్థం. భారతదేశం వంటి దేశాల్లో మారుతున్న వాతావరణం యొక్క స్పష్టంగా కనిపించే ప్రభావాలు ప్రపంచాన్ని ప్రమాదంలో ఉంచాయని కూడా యూఎస్ ఆరోపిస్తోంది. భారతదేశం వంటి దేశాల్లో హానికరమైన వాతావరణం కొత్త సాధారణంగా మరియు పేదవారికి మరియు అత్యంత బలహీనులకి భారీ నష్టాల్ని కలిగించటానికి దారితీస్తోందని యూఎస్ పేర్కొంది.
- ఇది చేదు నిజం. అత్యంత చేదు నిజం. యూఎస్ వినియోగం మరియు జీవనశైలిలో మార్పులు తీసుకురావల్సిన అవసరం ఉంది.

**న్యూఢిల్లీ, అక్టోబర్ 19, 2015:** అమెరికన్ ఇంటెండెడ్ నేషనల్లీ డిటర్మిండ్ కంట్రిబ్యూషన్ (ఐఎన్‌డిసి) తీవ్రమైన అభియోగంపై, వాతావరణం మార్పు గురించి యూఎస్ ఏదీ అదనంగా చేయటం లేదు అని ఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్వైరన్‌మెంట్ పేర్కొంది; ఆర్థిక కారణాలు మరియు మార్కెట్ శక్తుల వల్ల చాలా వరకు మార్పులు సహజంగా మరియు వాటంతటవే జరుగుతున్నాయి. పెరిగిన అభివృద్ధి మరియు వినియోగం వల్ల మెరుగుదలలు వృథా అవుతూ అధ్వాన పరిస్థితి ఏర్పడింది. 'కాపిట్యాన్ అమెరికా : యుఎస్ క్లైమేట్ గోల్స్ -ఎ రెకనింగ్' పేరుతో సెంటర్ ఈరోజు అధ్యయనాన్ని ఇక్కడ విడుదల చేసింది.

'యుఎస్ ఐఎన్‌డిసి లక్ష్యపూరితంగా లేదు లేదా న్యాయబద్ధంగా లేదు' అని నివేదికని విడుదల చేస్తూ సీఎస్ఈ డైరక్టర్ జనరల్ సునీత నారాయణ్ అన్నారు. యుఎస్ వాతావరణ లక్ష్యాలపై అటువంటి సమగ్రమైన విశ్లేషణ చేసిన సీఎస్ఈ దక్షిణాదికి చెందిన మొదటి మేధావి.

తక్కిన ప్రపంచం వాతావరణ మార్పుతో పోరాడటానికి సిద్ధమైనా యూఎస్ ఆర్థిక వ్యవస్థ యొక్క ముఖ్యమైన ఆర్థిక రంగాలైన -శక్తి, రవాణా, పరిశ్రమ మొదలైనవి మాత్రం పని చేస్తుంటాయి మరియు 2030 వరకు యథాతథ పరిస్థితిలో కొనసాగుతాయని నారాయణ్ అన్నారు.


Founder Dir ector
ANIL AGARW AL

EXECUTIVE BOARD

Chairperson
M.S. SW AMINA THAN

Dir ector General
SUNIT A NARAIN

Deputy Dir ector General
CHANDRA BHUSHAN

Members
B.D. DIKSHIT
BHARA TI CHA TURVEDI
G.N. GUPT A
JAGDEEP GUPT A
MAHESH KRISHNAMURTHY
N.C. SAXENA
N.J. Rao
WILLIAM BISSELL

## శక్తి గురించి

సీఎస్ఈ డిప్యూటీ డైరక్టర్ జనరల్ చంద్ర భూషణ్ ఇలా అన్నారు: 'తక్కువ కార్బన్ వైపుగా ఆర్థిక వ్యవస్థని మార్చటానికి యూఎస్ ఎటువంటి విధానాల్ని అమలు చేయలేదు. ఫలితంగా యూఎస్ 2030 నాటికి ఇప్పటి కంటే 20 శాతం ఎక్కువ శిలాజ ఇంధనాల్ని ఉత్పత్తి చేసి వినియోగిస్తుంది. 2030లో పునరుత్పాదక శక్తి ప్రాథమిక శక్తికి కేవలం 15 శాతం మాత్రమే తోడ్పడుతుంది-ఇది ప్రస్తుతమున్న దానికంటే కేవలం 11 శాతం మాత్రమే ఎక్కువ.

భూషణ్ ఇలా అన్నారు : విద్యుత్తు రంగం నుంచి ఉద్గారాల్ని తగ్గించటానికి అధ్యక్షుడు ఒబామా యొక్క అత్యంత లక్ష్యభరితమైన వాతావరణ కార్యాచరణ ప్రణాళిక 'ద క్లీన్ పవర్ ప్లాన్' (సీపీపీ ) సాధారణంగా కంటే అత్యంత తక్కువ లక్ష్యభరితంగా ఉంది. బొగ్గు వాడకం నుంచి సహజ వాయువుకి మారటం వల్ల 2005-2014లో , విద్యుచ్ఛక్తి రంగం ఉద్గారాలు సంవత్సరానికి 1.8 శాతం తగ్గిపోయాయి. సీపీపీ కింద ఇది ఇప్పటి నుంచి 2030 నాటికి కేవలం 1.6 శాతం మాత్రమే తగ్గుతుంది. 2030లో కూడా , యూఎస్‌లో బొగ్గు మరియు గ్యాసుల నుంచి విద్యుచ్ఛక్తిలో సుమారు 60 శాతం ఉత్పత్తి అవుతుంది.'

## రవాణా గురించి

రవాణాకు సంబంధించిన ఉద్గారాల్లో కళ్లెం వేయటానికి సంచారాలపై కొత్త ఆవిష్కరణలు అవసరమని తక్కిన ప్రపంచ ం తెలుసుకు ంది, అందువల్ల కార్లు కాకుండా ప్రజలు ముందుకు వెళ్తారు. కానీ యూఎస్ మాత్రం ఇందుకు వ్యతిరేక దిశలో ఉంది. ప్రజా రవాణాని ఉపయోగించే తలసరి ట్రిప్స్ యూఎస్‌లో తగ్గిపోయాయి, మాంద్యంగా ఉన్నాయి; 86 శాతం అమెరికా ప్రజలు కార్లని ఉపయోగించే ప్రయాణిస్తారు-ఈ పోకడలో ఎటువంటి మార్పు లేదు. ప్యాసింజర్ కారు ఉద్గారాలు ఏటా 1 శాతం పెరుగుతున్నాయి, మరియు 2017లో కారు విక్రయాలు మరింత ఎక్కువగా ఉండనున్నట్లుగా వర్ణించబడింది.

వాహనాలకు ఇంధన సామర్థ్యం ప్రామాణాలపై యుఎస్‌కి ఉన్న అపారమైన నమ్మకం కావల్సినంతగా లేదు. వాహనాలు మరింత సమర్థవంతంగా తయారవుతుంటే, అమెరికా ప్రజలు మరింతగా డ్రైవ్ చేస్తున్నారు. యుఎస్ ప్రైవేటు కార్లని ఉపయోగించటం మానివేయాలని మా విశ్లేషణ చూపిస్తోందని నారాయణ్ అన్నారు.

## భవనాల గురించి

1980-2009లో, యూఎస్‌లో గృహ రంగంలో శక్తి తీవ్రత 37 శాతానికి తగ్గిపోయింది. కానీ అదే సమయంలో, మరిన్ని ఎక్కువ ఇళ్లు నిర్మించబడ్డాయి మరియు ఇళ్ల పరిమాణం కూడా 20 శాతం పెరిగింది. అదే సమయంలో, సమర్థవంతమైన ఉపకరణాల్ని ఉపయోగించటం గణనీయంగా పెరిగింది. అసలుగా శక్తి వినియోగం మాంద్యంగా ఉండిపోయింది మరియు క్షీణించలేదు అని దీని అర్థం. అందువల్ల లభించవల్సి ఉండాల్సిన విస్తృతమైన ప్రయోజనాలు కోల్పోవటం జరిగింది.

## పరిశ్రమ గురించి

యూఎస్‌లో ఉద్గారాలు మరియు శక్తి వినియోగం తగ్గిన ఏకైక రంగం పరిశ్రమ. కానీ పారిశ్రామిక వస్తువుల వినియోగం మాత్రం పెరిగిపోయింది. యూఎస్ ఈ వస్తువుల్ని తయారు చేయటం లేదు. దానికి బదులు, దిగుమతి చేసిన వస్తువులు కొనుగోలు చేసిన వస్తువులకు ఇప్పుడు 60 శాతంగా ఉన్నాయి. నారాయణ్ ఇలా అన్నారు: అంటే పారిశ్రామిక ఉద్గారాలు తక్కువ కాలేదు కానీ కేవలం బయటి దేశాలకు పంపించబడ్డాయి.'

## వినియోగం ఒక సమస్య

యూఎస్ వాతావరణ విధానం వస్తువులు, సేవల విస్తృతమైన వినియోగం సమస్యని పరిష్కరించలేదు. యూఎస్‌లో వినియోగ వ్యయం 1990 నుంచి గణనీయంగా పెరిగిపోయింది. విలువ విషయంగా, యూఎస్ 1990- 2014 మధ్య తన మొత్తం వస్తువులు మరియు సేవల వినియోగాన్ని రెట్టింపు చేసింది.

భూషణ్ ఇలా అన్నారు: ' యూఎస్ తలసరి ఇంటి వినియోగ వ్యయం ఈయు-28 ఇంటికి రెట్టింపుగా, చైనీస్‌కి 24 రెట్లు, భారతదేశపు ఇంటికి 44 రెట్లు ,బంగ్లాదేశ్ ఇంటికి 64 రెట్లు మరియు మలావి ఇంటికి 173 రెట్లు ఎక్కువగా ఉంది. అటువంటి అత్యధిక వినియోగ స్థాయిని నివారించకుండా, యూఎస్ వాతావరణ మార్పుని వాస్తవికంగా పరిష్కరించలేదు.

## చవక శక్తి వినియోగానికి దారితీస్తుంది.

శక్తి వినియోగంలో పెరుగుదల మరియు అందువల్ల సిఓ2 ఉద్గారాలు, చవక ధరలకు లభించే శక్తితో నేరుగా సంబంధాన్ని కలిగి ఉన్నాయి. యూఎస్‌లో, శక్తి ధరలు తక్కువగా ఉన్నాయి మరియు అతి తక్కువ అవుతున్నాయి. 1990-2014లో , పట్టణ వినియోగ ధరల సూచిక 81 శాతం పెరిగింది, కానీ నివాసిత విద్యుచ్ఛక్తి యొక్క ప్రతీ యూనిట్ ధర యూఎస్‌లో 12 శాతానికి తగ్గింది. ఫలితంగా: 1990లో తలసరి విద్యుచ్ఛక్తి

వినియోగం 11,373 కిలో-వాట్స్ /గంటలు /సంవత్సరానికి (కేడబ్ల్యూహెచ్/సంవత్సరానికి) నుంచి 2014లో 12,113 కేడబ్ల్యూహెచ్‌గా /సంవత్సరానికి పెరిగింది.' శక్తి సామర్థ్యాన్ని మెరుగుపర్చటానికి చేసిన అన్ని ప్రయత్నాలకి ధరల్లో ఈ తగ్గుదలలు నిజానికి వ్యతిరేకంగా ఉన్నాయి,' అని భూషణ్ అన్నారు.

## సీఎస్ఈ ముఖ్యమైన ముగింపులు

- యూఎస్ ఐఎన్‌డీసీ లక్ష్యభరితంగా లేదు లేదా న్యాయబద్ధంగా లేదు: 2025 నాటికి 2005 స్థాయిల కంటే తక్కువగా 26-28 శాతానికి ఉద్గారాల్ని తగ్గిస్తానని యూఎస్ ఐఎన్‌డీసీ వాగ్దానం చేసింది. ఇది 2025 నాటికి 1990 స్థాయిల కంటే తక్కువగా కేవలం 13-15 శాతంగా మాత్రమే ఉద్గారాలు తక్కువ కావటానికి సమానం. అనగా 2025లో, దాని తలసరి ఉద్గారాలు 13.5 టన్నులుగా ఉండనుంది. పోల్చి చూస్తే, 2030 నాటికి 1990 స్థాయిల కంటే తక్కువగా 40 శాతానికి తగ్గించటానికి ఈయు కట్టుబడింది. అనగా 2025లో ఈయూ తలసరి ఉద్గారాలు 7.0 టన్నులుగా - సుమారుగా యూఎస్‌కి సొగానికి ఉంటుంది. 2025లో భారతదేశపు తలసరి ఉద్గారాలు 3.0-3.5 టన్నులుగా -యూఎస్‌కి నాలుగవ వంతుగా ఉంటుంది.
- గతంలో చేసిన మాదిరిగానే యూఎస్ తక్కిన కార్బన్ అసమానంగా ఆధిపత్యంలో కొనసాగుతుంది. అంతర్జాతీయ జనాభాలో 5 శాతం గల యూఎస్ 2030 వరకు అంతర్జాతీయ బడ్జెట్‌లో 17.25 శాతం భాగస్వామంగా ఉంటుంది. 2030 తర్వాత, ఇతర దేశాలకు కార్బన్ బడ్జెట్ ఉండనే ఉండదు.
- 2005 తర్వాత యూఎస్ జీహెచ్‌జీ ఉద్గారాల్లో విధానాలు ప్రేరేపించే తక్కువ స్థాయి పోకడకు ఆధారం లేదు. నిజానికి, ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్న కొద్దీ, వినియోగం కూడా పెరుగుతోంది, ఫలితంగా ఉద్గారాలు పెరుగుతున్నాయి.
- యూఎస్‌కి చెందిన వాతావరణ మార్పు కార్యాచరణ ప్రణాళికలన్నీ , దేశీయ మరియు ఐఎన్‌డీసీలు సాధారణంగా ఉన్నాయి. అవి ఆర్థిక వ్యవస్థని తక్కువ కార్బన్ గల వ్యవస్థగా మార్చటం లేదు.
- లక్ష్యపూరితమైన కార్యాచరణని తీసుకోకుండా, వాతావరణ మార్పుతో పోరాటం చేసే భారాన్ని యూఎస్ ఇతర దేశాల పైకి నెడుతోంది.
- ఒక విభాజనకారి శక్తి, మనం పారిస్ కోసం తయారైనట్లుగా.
- యూఎన్ వాతావరణ మార్పు సంప్రదింపుల్లో యూఎస్ ఒక పెద్ద విభాజక శక్తిగా ఉంది. యూఎస్ అవలంబించే ఎటువంటి దేశీయ కార్యాచరణ విధానం లేని పద్ధతి యూఎన్ వాతావరణ మార్పు సదస్సుని- 'సాధారణమైన కానీ వేర్వేరు బాధ్యతలు మరియు సంబంధిత సామర్థ్యాలు' పై ఆధారపడిన ఒక చర్యని ప్రతీ దేశం తీసుకోవల్సిన ఒక వేదిక నుంచి అట్టడుగు స్థాయి కోసం పరుగులు తీయటంలో పోటీ పడుతున్న దేశాల వేదికగా మారిపోయింది.
- నారాయణ్ ఇలా అన్నారు " ప్రతీ ఒక్కరికి తక్కువ లక్ష్యం ఉందని బలహీనంగా ఉన్న యూఎస్ లక్ష్యానికి అర్థం. ఈరోజు వాతావరణ పని పథకం 'బాటమ్-అప్', 'జాతీయపరంగా నిర్ధారించిన కార్యం' మరియు 'స్వచ్ఛందం' శబ్దజాలాన్ని ఆమోదించింది. ఇవి యూఎస్ కనుగొన్నవి మరియు పదసృష్టి చేసినవి. కేవలం యూఎస్‌కి మాత్రమే సరిపోతాయి.
- ఆమె అడగటం కొనసాగించింది: " 2010 లో కాన్‌కన్ మరియు 2011లో దర్బన్‌లలో చేసినట్లుగా యూఎస్‌కి అనుగుణంగా ఉండే విధంగా వాతావరణ సదస్సుని మళ్లీ రూపొందించాలా అనే పెద్ద సవాలు ప్రపంచం ముందుకు రాబోతోంది. లేదా , పేదవారికి మరియు ఎక్కువ ప్రభావానికి గురైన వారికి సరిపోయే ఒక అంతర్జాతీయ వ్యవహారాన్ని రూపొందించటానికి ప్రపంచం ఒక చోటకి చేరాలా? ప్యారిస్‌లో పరిస్థితి ఇది. ఇంతకంటే ఎక్కువ ఏమీ లేదు. తక్కినవన్నీ చూపించటానికి మరియు చూడటానికి మాత్రమే.